క్లుప్తంగా

బ్రహ్మన్నకు ఓటువేసి గెలిపించండి



వినుకొండ (నూజెండ్ల): ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గెలుపును కాంక్షిస్తూ ఆయన కుటుంబసభ్యులు పట్టణంలోని ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 7వ వార్డులో ఆయన కుమార్తె మణి కుమారి, 8వ వార్డులో బొల్లా కోడలు స్వప్న ఇంటింటికీ తిరిగి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని ప్రతి ఒక్కరికీ తెలియజేస్తూ, ఇలాంటి అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ వినుకొండలో బొల్లా బ్రహ్మనాయుడును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

23వ వార్డులో డాక్టర్ సుష్మితారెడ్డి ప్రచారం



నరసరావుపేట: వచ్చే నెల 13న జరిగే ఎన్నికల పోలింగ్‌లో పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులు డాక్టర్ పి.అనీల్‌కుమార్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలకు ఓటువేసి గెలిపించాలని డాక్టర్ గోపిరెడ్డి సతీమణి డాక్టర్ సుష్మితారెడ్డి నియోజకవర్గ ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం 23వ వార్డు వెంకటాద్రినగర్, బ్యాంకు కాలనీల్లో ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం చేశారు. అయ్యప్పస్వామిదేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పూనూరి రమాదేవి, కోటిరెడ్డి దంపతులు, పొన్నపాటి విజయకృష్ణారెడ్డి, కామిరెడ్డి నాగిరెడ్డి, మారూరి శివారెడ్డి, సానికొమ్ము సుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఉచిత యోగ శిక్షణ శిబిరం

నరసరావుపేట ఈస్ట్: శ్రీ వెంకటేశ్వర యోగ సేవా కేంద్రం నరసరావుపేట శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ సోమవారం నుంచి 28 రోజుల పాటు ఉచిత యోగ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు యోగాచార్యులు కూనిశెట్టి వెంకట జనార్ధన గురుజీ శనివారం తెలిపారు. శ్రీ పట్టాభిరామస్వామి వారి దేవస్థానంలో ప్రతి రోజు ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు యోగశిక్షణ ఇస్తామన్నారు.

బీపీ మండల్ వర్ధంతి

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బీసీ రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొని బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీపీ మండల్ చేసిన సేవల గురించి ఆయన కొనియాడారు. కార్యక్రమంలో బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

చిలకలూరిపేట: ప్రతిభగల ఆర్యవైశ్య విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా ఆవోపా ఆధ్వర్యంలో బంగారు, వెండి పతకాలతో సత్కరించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆవోపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొట్టి శ్రీరాములు తెలిపారు. 2024లో పదో తరగతి, ఇంటర్, వివిధ రకాల ప్రవేశ పరీక్షలలో అత్యంత ప్రతిభకనబరిచిన విద్యార్థులకు పతకాలు అందిస్తామన్నారు. నీట్, జేఈఈ అడ్వాన్స్, ఏపీఈఏపీసెట్ వంటి ప్రవేశ పరీక్షలలో ప్రతిభకనపరిచిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పదో తరగతిలో 95 శాతానికి పైగా సాధించిన విద్యార్థులు, ప్రవేశ పరీక్షల్లో వెయ్యిలోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను నింపి 9866698431 నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపాలన్నారు. పతకాలతో పాటు మెమెంటో, ప్రశంసా పత్రం అందజేయబడుతుందన్నారు. పతకాలు ఏ రోజు ఇచ్చేది, వేదిక తదితర వివరాలు త్వరలో ప్రకటిస్తామన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

వినుకొండ(నూజెండ్ల): మండల పరిధిలోని విఠంరాజుపల్లి గ్రామ సమీపంలో శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం... శావల్యాపురం మండలం గంటావారిపాలెం గ్రామం పాముల కాలనీకి చెందిన కామేశ్వరరావు ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు.

మద్యం బాటిళ్లు తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

నాదెండ్ల: అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని నాదెండ్ల పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై జె.బలరామ్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు తిమ్మాపురం గ్రామానికి చెందిన జోషి ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి కొనుగోలు చేసిన 15 క్వార్టర్ బాటిళ్లలో నాదెండ్ల నుంచి తిమ్మాపురం వెళ్తున్నాడు. మార్గమధ్యలో పోలీసులకు అనుమానం వచ్చి తనిఖీ చేసి అతని వద్ద మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

చారిత్రక గ్రామాల్లో అభివృద్ధి పరుగులు

- రూపురేఖలు మారిన కొండవీడు కొత్తపాలెం గ్రామాలు
- కొండవీడు సచివాలయంలో రూ.23.94 కోట్ల లబ్ధి
- డీబీటీ ద్వారా రూ.15.92 కోట్ల ప్రయోజనం
- నాన్‌డీబీటీ ద్వారా రూ.8 కోట్లకు పైగా అభివృద్ధి
- రెండు గ్రామాల్లో అన్ని రకాల ప్రభుత్వ సేవలు

ఒక్క అవకాశం ఇస్తే గ్రామాల రూపురేఖలు మారుస్తామని చెప్పి.. పగ్గాలు చేపట్టిన తరువాత దాన్ని అమలు చేసి చూపించిన ఘనత జగనన్న పాలనకే దక్కుతుంది. నాడు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండే గ్రామాలు నేడు అదే అభివృద్ధికి కేరాఫ్‌గా నిలుస్తున్నాయి. ఎంతో ఘనకీర్తి కలిగిన కొత్తపాలెం (పుట్టకోట), కొండవీడు పంచాయతీల్లో నేడు ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసింది వైఎస్సార్ సీపీ ప్రభుత్వం

యడ్లపాడు: మండలంలోని చారిత్రక నేపథ్యం కలిగిన ప్రాంతాలు చాలానే ఉన్నాయి. వాటిలో కొత్తపాలెం (పుట్టకోట), కొండవీడు పంచాయతీలు. ఇవి రెండు ఒకే గ్రామ సచివాలయం పరిధిలో ఉన్నాయి. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి పనులతో వీటి రూపురేఖలే పూర్తిగా మారిపోయాయి. చిలకలూరిపేట–తాడికొండ నియోజకవర్గాలకు సరిహద్దు అయిన ఈ రెండు గ్రామాలు మండల కేంద్రం యడ్లపాడుకు కొండవీడు 15 కి.మీ, పుట్టకోట 17 కి.మీ దూరంలో ఉన్నాయి. దశాబ్దాల కాలంగా ప్రతి చిన్న అవసరాలకు తమ పనులు మానుకొని మండల కేంద్రాలకు వెళ్లి రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఫుల్‌స్టాప్ పెట్టింది.

సచివాలయం వ్యవస్థ ద్వారా పాలన గ్రామస్థాయికి తెచ్చి.. అవినీతి రహిత విధానానికి నాంది పలికింది. పుట్టకోటలో 1,408 మంది, కొండవీడులో 2,318 మంది జనాభా కలిగిన రెండు గ్రామాల్లో 90 శాతానికి పైగా సన్న, చిన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలే ఉన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఐదేళ్ల పారదర్శక పాలనలో దశాబ్దాల కాలంగా లభించని సంక్షేమ లబ్ధిని ఇక్కడ ప్రజలు పొందారు. దీనికి తోడు పలు అభివృద్ధి పనులు జరిగాయి. ఇందుకు కొండవీడు గ్రామ సచివాలయంలో జరిగిన డీబీటీ, నాన్ డీబీటీ పనులే మంచి ఉదాహరణ.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి ఇలా..

కొండవీడులో గ్రామ సచివాలయం రూ.40 లక్షలు, ఆర్‌బీకే రూ.21లక్షలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ రూ.20 లక్షలు మంజూరై వివిధ నిర్మాణ దశల్లో ఉండగా, రూ.35 లక్షలతో పోలేరమ్మ గుడి పక్కవీధి, కొండమిట్ట, ముస్లింవాడ, కొత్త సచివాలయం వద్ద సీసీరోడ్లు, డ్రెయిన్లు, వైన్‌షాపు దారి, పొలిమేర ప్రాంత మార్గంలో రూ.5 లక్షలతో గ్రావెల్ రోడ్లు, సీఎండీఎఫ్ నిధులు రూ.3 లక్షలతో రెండు ఎస్సీకాలనీల్లో–2, కుమ్మరికాలనీ–1 బోర్లు ఏర్పాటు. రూ.8.50 లక్షలతో నాయుళ్ల బజారు–2, మాదిగపల్లి–4, పాత మాలపల్లి–1, డంపింగ్ యార్డు వద్ద –1, దాదాపీర్ దర్గావద్ద–1 బోరు ఏర్పాటు, మరో రూ.50 వేలతో పీర్లచావిడి వద్ద బోరు మరమత్తు చేపట్టారు. అలాగే రూ.14 లక్షలతో జగనన్న కాలనీలో లెవలింగ్ పనుల నిర్వహణ. మొదట కొత్తపాలెం, కొండవీడు, కోట గ్రామాల ప్రజలకు ఒకేచోట ప్రభుత్వ నివేశన స్థలా లు ఎంపిక చేసినా, ఊరికి దూరంగా ఉన్నాయని రూ.45 లక్షలతో 2 ఎకరాల ప్రైవేటు స్థలం సేకరణకు సిద్ధం చేశారు. ఇప్పటికే కొండవీడు –40, పుట్టకోట–21, కోట –21 మంది పేదలకు ఇళ్లు మంజూరు.





రూపురేఖలు మారిన కొండవీడు యూపీ స్కూల్

నాడు–నేడుతో మహర్దశ

మనబడి నాడు–నేడు కార్యక్రమం ద్వారా రూ.24 లక్షలతో కొండ వీడు యూపీ స్కూల్, అదనపు గదులకు మరో రూ.50 లక్షలు, పీఎంశ్రీ కింద ఆట స్థలానికి రూ.లక్ష మంజూరు, ఇందులోనే ఉన్న అంగన్‌వాడీకు రూ.5 లక్షలు, స్థానికంగానే ఉన్న హెచ్‌డబ్ల్యూ ప్రాథమిక పాఠశాల రూ.17 లక్షలతో అభివృద్ధి.

కొత్తపాలెం గ్రామంలో..

రూ.16 లక్షలతో ప్రాథమిక పాఠశాల ఆధునీకరణ, ప్రహరీ నిర్మాణం, రూ.2 లక్షలతో ఓసీ అంగన్‌వాడీ సెంటర్ అభివృద్ధి, రూ.9 లక్షలతో జలజీవన్ మిషన్ ద్వారా 55 ఇళ్లకు కుళాయిలు, పైపులైన్ల పనులు, రూ.2 లక్షలతో హిందూ శ్మశాన వాటికలో షెడ్డు ఏర్పాటు, వసతులు కల్పన.



కొండవీడు యూపీ స్కూల్‌కు ఒనగూరిన నూతన కట్టడాలు

రెండు గ్రామాల్లో రూ.20.33 కోట్ల లబ్ధి

కొండవీడు, పుట్టకోట గ్రామాలకు ఐదేళ్ల కాలంలో సంక్షేమం, అభివృద్ధి పనులు వెరసి మొత్తం 8229 వాటికి రూ.23,94,22,443 లబ్ధి చేకూరింది. డీబీటీ ద్వారా 23 సంక్షేమ పథకాలు రెండు గ్రామాలకు చెందిన 6219 మందికి రూ.15,92,23,886 నగదు నేరుగా వారి ఖాతాలకు జమకాగా, అలాగే జగనన్న తోడు, గోరుముద్ద, రైస్‌కార్డుల పంపిణీ, ట్యాబ్‌లు, విద్యాకానుక పంపిణీ, వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం కింద 2010 పనులకు రూ.4,46,98,557లబ్ధి జరిగింది. ఇక కొండవీడులో అభివృద్ధి పనులకు రూ.1.47 కోట్లు, ఫిరంగిపురం డీఎస్ పరిధిలోని ఆర్అండ్‌బీ శాఖ రూ.89 లక్షలతో సీసీ రోడ్డును నిర్మించింది. కొత్తపాలెంలో మంచినీటి కోసం రూ.9 లక్షలు, రెండు గ్రామాల్లో మనబడి నాడు–నేడు ద్వారా రూ.57 లక్షలు వెరసి నాన్ డీబీటీ కింద మొత్తం రూ.8,01,98,557 లబ్ధి చేకూరింది.



నాడు-నేడుతో అభివృద్ధి చెందిన కొత్తపాలెం ఓసీ అంగన్‌వాడీ కేంద్రం



కొత్తపాలెంలో నాడు-నేడుతో ఆధునీకరణ చేసిన ఎంపీపీఎస్ స్కూల్



కొత్తపాలెం హిందువులు అంత్యక్రియల కోసం ఏర్పాటు చేసిన షెడ్డు



కొండవీడులో నిర్మించిన సీసీ రోడ్డు

అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి



సచివాలయం పరిధిలోని ప్రతి కుటుంబానికి నవరత్న సంక్షేమ పథకాలు తప్పని సరిగా లభించాయి. ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఎవరీ సిఫార్సు లేకుండా అర్హత ఉన్న వారికి నేరుగా ఆయా పథకాలు అందాయి. జగనన్న పారదర్శక పాలనకు నిదర్శనమిదే.

–షేక్ మొహమ్మద్ యూనీస్, సర్పంచ్ కొండవీడు

వలంటీర్ల సేవలు ఎనలేనివి



ఒక్క సంక్షేమ పథకాలే కాదు. జగనన్న సురక్ష ద్వారా ఉచితంగా సర్టిఫికెట్లు, ఆరోగ్య సురక్ష ఉచిత హెల్త్‌క్యాంపు, ఫ్యామిలీ డాక్టర్, క్యాన్సర్ చెకప్‌లు జరిగాయి. అన్నింటికీ మించి కోవిడ్ సమయంలో వలంటీర్ల ద్వారా ప్రభుత్వం అందించిన సేవలు ఎనలేనివి. ప్రజలు ఎప్పటికీ మరిచిపోరు.

–మానం సాంబయ్య, ఉపసర్పంచ్, కొత్తపాలెం

బీసీలను గుర్తించిన ఏకైకనేత సీఎం జగన్

బీసీ నాయకుల ఆత్మీయసభలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: రాష్ట్రంలో బీసీలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థానాల్లో సముచిత స్థానం కల్పించిన ఏకైకనేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. స్థానిక జూపల్లి సెంటర్‌లో ఏర్పాటు చేసిన బీసీల ఆత్మీయ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బీసీల కోసం ఒక అధ్యయన కమిటీ వేసి కార్పొరేషన్ సంస్థ ఏర్పాటు చేశారన్నారు. టీడీపీ హయాంలో కనీసం కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేయలేదని గుర్తు చేశారు. అయితే కొన్ని ఆర్థిక ఇబ్బందుల వల్ల కార్పొరేషన్‌లకు నిధులు ఇవ్వలేక పోయారని, రానున్న కాలంలో ఆర్థిక వనరులు కూడా కల్పిస్తారని చెప్పారు. మే 13 నుంచి జరగబోతున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థులుగా 48 సీట్లు బీసీలకు ఇచ్చిన ఘనత మన జగనన్నకు మాత్రమే దక్కిందన్నారు. బీసీ వర్గాలు అంటే అన్నకి ప్రాణమన్నారు. అభివృద్ధి అంటే బడుగు, బలహీన వర్గాల వారికి సమన్యాయం చేయడమే నిజమైన అభివృద్ధి అని నమ్మారన్నారు. పార్లమెంటు సభ్యుడిగా పి.అనిల్‌కుమార్ యాదవ్ నెల్లూరు నుంచి నరసరావుపేటకు తీసుకొచ్చి బీసీలకు ప్రాధాన్యత కల్పించారని వెల్లడించారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో 50 శాతం స్థానాలు బీసీలకు కేటాయించారని అన్నారు.

అన్నీ సర్వే సంస్థలు వైఎస్సార్ సీపీకే అనుకూలంగా ఉన్నాయని, 116 స్థానాలకు పైగా విజయం సాధిస్తామని ఆరే మస్తాన్ సర్వే సంస్థలో తేలిందన్నారు. గతంలో బీసీల ఓట్ల శాతం 43 ఉండేదని, ప్రస్తుతం అది 53 శాతం పెరిగిందన్నారు. మహిళ ఓటర్లు అధికంగా వైఎస్సార్ సీపీకి అనుకూలంగా ఉన్నాయని అన్నారు. బీసీలు అందరూ బటన్ నొక్కి వైఎస్సార్‌సీపీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర బీసీ వెల్ఫేర్ జేఏసీ అధ్యక్షులు అంగిరేకుల ఆదిశేషు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు జరగని మేలు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాల ద్వారా బీసీలు లాభపడ్డారన్నారు. చట్టసభల్లో బీసీలకు ప్రాతినిథ్యం కల్పించారని ప్రతిపాదించారన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో 50 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చారని, ఏ రాజకీయ పార్టీ ఇవ్వని విధంగా 48 సీట్లు తమ పార్టీ తరపున ఇచ్చారన్నారు. రాజ్యసభలో ఐదుగురికి, శాసన మండలిలో అత్యధికంగా స్థానం కల్పించారని, 11 మంది మంత్రులుగా చేశారన్నారు. చిన్న కులాలు, సంచార జాతుల వారిని, సామాన్య కార్యకర్తను కూడా నాయకులుగా చేసి అగ్రతాంబూలం కల్పించారన్నారు. రానున్న రోజుల్లో బీసీలు అందరూ ఐక్యంగా మద్దతు పలికి అఖండ మెజార్టీ కల్పించాలని కోరారు. తొలుత బీసీ మండల్ వర్థంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జంగం, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్లు ప్రసన్నా, దేవళ్ల రేవతి, ముదిరాజు కార్పొరేషన్ డైరక్టర్ ఇయం.స్వామి, బీసీ సంక్షేమసంఘ రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు నాని, వెనుకబడిన సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకటేష్, రిటైర్డు ఎస్ఐ ఎస్.కాశింపీరా, సీనియర్ నాయకుడు బోయిన సుబ్బారావు, బీసీ వెల్ఫేర్ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు జి.సాంబశివరావు, నాయీ బ్రాహ్మణుల సంఘ నాయకులతో పాటు పలు కులాల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి, బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అంగిరేకుల ఆదిశేషు

వైఎస్సార్ సీపీతోనే సామాజిక న్యాయం

శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు

బొల్లాపల్లి: సామాజిక, సమన్యాయం అమలు చేయడంలో వైఎస్సార్ సీపీ ముందంజలో ఉందని వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండల కేంద్రంలోని బొల్లాపల్లిలో మండల స్థాయి బీసీ నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లా మాట్లాడుతూ వైఎస్సార్ సీపీలో బీసీలకు పెద్దపీట వేశారని అన్నారు. పల్నాడు జిల్లాకు బీసీ అభ్యర్థి పోటీలో అవకాశం కల్పించారని, సద్వినియోగం చేసుకొని గెలిపించుకోవాల్సిన బాధ్యత బీసీ నాయకులపై ఉందన్నారు. గతంలో పల్నాడు చరిత్రలో ఎన్నడూ లేదని, ఏ పార్టీ కూడా బీసీలకు పార్లమెంటు సీటు కేటాయించలేదని, ముఖ్యమంత్రి జగనన్న ఆధ్వర్యంలో నరసరావుపేట పార్లమెంటు సీటును బీసీలకు కేటాయించి పి. అనిల్‌కుమార్‌యాదవ్‌ను బరిలోకి దింపారని అన్నారు.

రోడ్‌షోతో తెదేపాకు భయం

వినుకొండ రోడ్ షోలో జగనన్న ప్రభంజనంతో తెలుగుదేశం వర్గాల్లో భయం పట్టుకుందన్నారు. మరోసారి వైఎస్సార్ సీపీకి బొల్లాపల్లి మండలంలో తిరుగులేని మెజార్టీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికలు

బొల్లాపల్లి : మండలంలోని గండిగనుమల గ్రామ శివారు పైతండా నుంచి తెలుగుదేశం పార్టీని వీడి 20 కుటుంబాలు వైఎస్సార్ సీపీలోకి చేరారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యాపారస్తులకు అండగా ఉంటాం

వినుకొండ(నూజెండ్ల): వ్యాపార వర్గాలకు అండగా ఉన్న ఏకైక ప్రభుత్వం తమదే అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక ఫర్టిలైజర్స్ కల్యాణ మంపడంలో వ్యాపారస్తులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాపారస్తులపై ఎలాంటి ఆంక్షలు లేకుండా తమ హయాంలో ప్రశాంతంగా వ్యాపారాలు చేశారని, రానున్న రోజుల్లో వ్యాపార వర్గాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల పార్టీ వైఎస్సార్ సీపీ

శావల్యాపురం: బడుగు బలహీన వర్గాల పార్టీ అంటే వైఎస్సార్ సీపీ అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. శనివారం మండల స్థాయిలో బీసీల అత్మీయ సమావేశం విఘ్నేశ్వర డెయిరీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ యాగసిరి చెన్నమ్మ, ఏసురాజు, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్, మార్కెటు యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు,మండల కనీ్వనర్ భీమని అంకారావు, ఎంపీటీసీ సభ్యులు దేవనబోయిన పోతురాజు, మండల కోఆప్షన్ సభ్యులు దూదెకుల హుస్సేన్, మండల మైనారిటీ సంఘం అధ్యక్షులు దూదెకుల పెద మదార్,మండల బీసీ సంఘం నేత మాజీ జెడ్పీటీసీ సభ్యులు స్వర్ణాల వెంకట్రావు, మాజీ ఎంపీపీ గుత్తా కోటేశ్వరరావు,గ్రామపార్టీ అధ్యక్షులు వీరనారాయణ, జిల్లా వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి కావూరి మాబుసుభానయ్య, పొట్టిపాటి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్లు నాగులపాటి చెన్నయ్య, బొల్లా వెంకట సాంబశివరావు, సునీల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

స్ట్రాంగ్ రూమ్‌కు..

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వినుకొండ నియోజక వర్గ పరిధిలోని పార్లమెంట్‌కు సంబంధించిన ఎన్నికల సామగ్రి శనివారం పట్టణానికి చేరుకున్నాయి. నియోజక వర్గ ఎన్నికల అధికారి సుబ్బారావు ఆదేశాల మేరకు పట్టణంలోని నిర్మలా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్రపరచడం జరిగింది. బొల్లాపల్లి తహసీల్దార్, వినుకొండ డిప్యూటీ తహసీల్దార్, రాజకీయ నాయకుల సమక్షంలో వీడియోలు చిత్రీకరిస్తూ కంట్రోల్ యూనిట్, వీవీయూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, ఓటింగ్ యంత్రాలను భద్రపరిచారు. స్ట్రాంగ్ రూంకు భద్రతగా సీఐఎస్ఎఫ్ అధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక బలగాలు కాపల నిర్వహిస్తుండగా, పరిసర ప్రాంతాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. –వినుకొండ టౌన్



సీలు వేయడానికి వచ్చిన తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, నాయకులు

ప్రజా ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించండి

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు
- 33 వార్డులో ఎన్నికల ప్రచారం

చిలకలూరిపేట: నిరంతరం ప్రజల కోసం పాటుపడిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు కోరారు. పట్టణంలోని 33వ వార్డులోని సంజీవనగర్, ఆది ఆంధ్రాకాలనీ, ఏఎంజీ స్కావెంజర్స్ కాలనీలలో ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. వార్డులోని పార్టీ శ్రేణులతో కలసి ప్రచారాన్ని కొనసాగించారు. ఇంటింటికీ వెళ్లి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఐదేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా ఎన్నికల్లో వైఎస్సార్ సీపీదే విజయమని భరోసా వ్యక్తం చేశారు. పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్ కోసం నాడు–నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలు ఎన్నడూ లేనంతగా అభివృద్ధి బాట పట్టాయన్నారు. తనను ఎమ్మెల్యేగా, డాక్టర్ అనిల్‌కుమార్ యాదవ్‌ను ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కొచ్చెర్ల విజయలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దిరాల విశ్వనాథం, నాయకులు కొచ్చెర్ల కిషోర్, కొచ్చెర్ల రాజారత్నం, గుమ్మడి వెంకటేశ్వర్లు, కొణతం మనోజ్, కొణతం అబ్రహం, బండారు దాసు, వీరయ్య, జయకుమార్, చిలకా రాజు, ఉయ్యాల మురళి, లంకా రాజు పాల్గొన్నారు.

చిరుమామిళ్లలో ...

నాదెండ్ల: దోపిడీకి కేరాఫ్ టీడీపీదని.. సంక్షేమ ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ అని పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు విమర్శించారు. నాదెండ్ల మండలంలోని చిరుమామిళ్ల గ్రామంలో శనివారం రెండోరోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించారు. ప్రచారానికి వచ్చిన తొలిరోజుకు మించి రెండోరోజున పార్టీ నాయకులు ఘనస్వాగతం పలుకగా, మహిళలు హారతులిచ్చి సాదరంగా ఆహ్వానించారు

వైఎస్సార్ సీపీలో చేరికలు

చిలకలూరిపేట: జగనన్న ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, నవరత్న సంక్షేమ పథకాలు చూసి టీడీపీని వీడి తమ పార్టీలోకి చేరుతున్నారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు చెప్పారు. పట్టణంలోని 13వార్డులోని శ్రీనివాసనగర్‌కు చెందిన 30 కుటుంబాలకు చెందిన టీడీపీ వారు ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో శనివారం చేరారు. వారికి కావటి మనోహర్‌నాయుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అన్నపరెడ్డి శ్రీనివాసరావు, జంగం దాసు, మంచాల కిరణ్‌కుమార్, బాబురావు, సురేష్ తదితర 30 కుటుంబాల వారు ఉన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షేక్ మీరాబి, పార్టీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్ తదితరులు ఉన్నారు.



అవ్వతో మాట్లాడుతున్న మనోహర్ నాయుడు

సాగర్ నీటితో సింగర చెరువు నింపుతాం

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): పట్టణ ప్రజలకు తాగునీరు కోసం సింగరచెరువును పూర్తిస్థాయిలో సాగర్‌నీటితో నింపేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తెలిపారు. వినుకొండ పట్టణ సమీపంలోని సింగరచెరువును ఎమ్మెల్యే బొల్లా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన సాగర్ కాలువలకు నీటిని విడుదల చేయడం జరిగిందని, మంచి నీటికి ఇబ్బందులకు లేకుండా చెరువును నింపుతామన్నారు. పట్టణంలో నీటిసమస్యను పరిష్కరించేందుకు అన్నివిధాలుగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సహకారంతో సాగర్ జలాలను నింపుకోగలుగుతున్నామని, మండుటెండలో కూడా నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నీటి సరఫరాపై శ్రద్ధ చూపే మాపై నీరు లేవని, నీరు ఇవ్వలేదని దుష్ప్రచారాలు చేస్తున్న టీడీపీ వారికి ఈ సింగర చెరువు నీరు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికే ఒకటి రెండు చెరువులు నింపామని, మరో రెండు రోజుల్లో ఇంకో చెరువును సైతం నింపి పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేయడం జరుగుతుందన్నారు. దుష్ప్రచారాలు చేస్తున్న ప్రతిపక్షాల వారికి గత పాలనలోని పదేళ్లుగా ట్రాక్టర్లతో బిందెల సంస్కృతి తీసుకొచ్చింది గుర్తులేదా అని ప్రశ్నించారు. గతంలో తాగునీటిని చేపల చెరువులకు మళ్లించుకుని ప్రజలను ఇబ్బందులకు గురి చేసింది మీరు కాదా, అలాంటి పనులు చేసిన మీరు ఇప్పుడు నీతి వాక్యాలు చెబుతుంటే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉందని ఎద్దేవా చేశారు.

నేడు గొరిజవోలులో కావటి ఎన్నికల ప్రచారం

నాదెండ్ల: మండలంలోని గొరిజవోలు గ్రామంలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివ నాగ మనోహర్ నాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు హాజరు కావాలని కోరారు.